స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యమొస్తే భావ స్వాతంత్ర్యం వస్తుందని నమ్ముతారు చాలా మంది. స్త్రీకి తన పర్యవేక్షణ అవసరమని పురుషుడూ, తన మీద పురుషాధిపత్యాన్ని తెలీకుండానే వొప్పుకుంటున్న దశలో స్త్రీ వున్నప్పుడు, భావస్వాతంత్ర్యం మాటేమిటి ?



# స్త్రీ

హరిశ్చంద్రప్రసాద్

ఆ రోజు ఆదివారం. కాస్త ఓపిగ్గా రావాల్సిన పరీక్ష[illegible] చదువుకుంటున్నాను. కమల వంటింట్లో ఏదో పని చేస్తున్నట్టు అలికిడి వినిపిస్తుంది. కమల మా రెండో చెల్లెలు. చిన్నప్పట్నించి నాతోనే వుండి చదువుకుంది. తనూ జూనియర్ లెక్చరర్ గా పనిచేసుంది తనకూ పేపరు దిద్దే పనివుంది. అయినా, కాఫీ పెట్టి నీకిచ్చిగాని. తను వేరే పని ముట్టుకోదు. పోనీ పని మనిషిని పెట్టుకుందాం అంటే వినిపించుకోదు ఇదరి కోసం ఎందుకులే అంటుంది. నేనా బ్రహ్మచారిని. పోనీ దానికైనా త్వరగా పెళ్ళి చేసెయ్యాలి.

"అన్నయ్యా, కాఫీ" కాఫీ ఇచ్చింది కమల. ఇంతలో మూర్తి వచ్చాడు ఉండేలులో గుండులా దూసుకుని. మూర్తి నా కొలీగ్. చాలా చురుకైనవాడు. స్త్రీలపట తనకంటూ కొన్ని అభ్యుదయ భావాలు ఉన్నవాడు. అయితే మా కమలతో మాత్రం వాదించటానికి భయపడ్డాడు. మీ చెల్లెలు వట్టి 'పాతకాలపు మనిషోయ్' అని రెండు మూడు సార్లు నాతో అన్న సందర్భాలు కూడా వున్నవి. మూర్తిని చూసి మా కమల వాడికి ఓ కప్పు కాఫీ ఇచ్చింది. "మా కమల పాతకాలపు మనిషా?" అన్న అనుమానం నాకోసారి వచ్చేది. కాదులే అని సరిపెట్టుకునేవాడిని.

"నడవ్వోయ్ ఆదివారంకూడా ఏం పెద్ద పని."

"సిటీలో పెద్ద సర్కసు వుంది పోదాం" అంటూ మూర్తి నన్ను లేవదీశాడు. నా కిష్టం లేకపోయినా బయలుదేరాను. మా కమలను అడిగాను వస్తావా ? అని. ఎవరో ఫ్రెండ్సు వస్తానన్నారు 'రాను' అంది.

"ఏదైనా "హరికథ" వుందేమో లేవోయ్" అన్నాడు వాడు కమలను ఎగతాళిచేస్తూ.

"కాబరే డాన్సు మాత్రం లేదులెండి" అంది కోపంగా మా కమల. దానికి మూర్తి నొచ్చుకున్నట్టు కన్పించాడు.

మేం సర్కసుకు బయలుదేరాం.

"నగ్నత గురించి నీ అభిప్రాయం ఏమిటి" అడిగాడు మూర్తి దారిలో.

"నగ్నత జుగుప్సాకరం" అన్నాను.

"అయితే ఈ నగ్నతను జనాలు ఎగరబడి ఎందుకు చూస్తున్నారు." మూర్తి మళ్ళీ అడిగాడు.

"అలా ఎవరో చూస్తారులే" అన్నాను నాకు ఆ విషయం పొడిగించటం ఎక్కువ ఇష్టంలేక.

"నగ్న చిత్రాలను ఎక్కువగా స్త్రీలు చూస్తారు. ఆ మాట కొస్తే పిల్లలు ఎక్కువగా చూస్తారు" అన్నాడు మూర్తి.

"ఇది ...రీ దారుణంరా" అన్నాను నేను.

"కాదు లేవోయ్. కావాలంటే 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చిన చిత్రాలు చూడటానికి ఎక్కువగా పిల్లలు మాత్రమే వస్తారు" అన్నాడు ఖచ్చితంగా.

"...రి ఇంవాక స్త్రీలు చూస్తారన్నావు కదా" అడిగాను.

"సినిమాల్లో నగ్నంగా కనిపించేది స్త్రీలే. అలాగే సర్కసులోకూడా నగ్నంగా కనపడటానికి ప్రయత్నించేది స్త్రీలే. అది చూడటానికి వచ్చేవాళ్ళుకూడా స్త్రీలే. కావాలంటే చూడు. ఈ సర్కసు చూడటానికి ఎంతమంది ఆడాళ్ళు వచ్చారో" అన్నాడు సర్కసు దగర స్త్రీలను చూపిస్తూ. నాకు నిజంగా ఆశ్చర్యం వేసింది. అక్కడున్న వాళ్ళలో స్త్రీలే ఎక్కువ. బయట పెట్టిన వాల్ పోస్టర్లు చాలా భాగం "స్త్రీ"లను ఎక్స్‌పోజ్ చేసి వున్నాయి. "స్త్రీ" మీద ఎంత పబ్లిక్కుగా వ్యాపారం జరుగుతుందో అనిపించింది నాకు.

"పోనీ ఈ స్త్రీలు ఎందుకు వీటిని తిరస్కరించరు?" అడిగాను మూర్తిని.

"అది వాళ్ళు స్త్రీలు' కావటం మూలానే" అన్నాడు మూర్తి.

తరువాత టిక్కెట్లు కొని లోపలికి వెళ్ళాం

రెండు మూడు మామూలు ఫీట్సు చేసిన తరువాత ఆడవాళ్ళను తెచ్చి రకరకాల ఫీట్సు చేయిస్తున్నాడు. అందరూ సంతోషంగా నవ్వుతున్నారు. ఆడాళ్ళ కోసం ప్రత్యేకించిన సీట్లన్నీ నిండిపోయి వున్నాయి. చూస్తూ చూస్తూ మూర్తి "రా పోదాం" అన్నాడు.

"ఇదేమిట" అన్నాను.

"రావోయ్ అలా హుస్సేన్‌సాగర్ వైపు పోదాం" అన్నాడు. వాడు లేవటం వల్ల, మేంమాట్లాడుకొనటంవల్లను మిగతా వాళ్ళకు ఇబ్బంది కలిగి కూర్చోమని కేకలు వేస్తున్నారు. ఇక బావుండదని నేను బయటకు వచ్చేశాను.

హుస్సేన్ సాగరు బెంచీల మీద కూర్చున్నాం.

"స్త్రీకి ఇంకా ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదు" అన్నాడు మూర్తి ఉండి

"ఈ విషయంలో భేదాభిప్రాయాలు ఉన్నమాట నిజమే కాని. ఇలా నువ్వు ఒక్కసారిగా ఆర్థిక స్వాతంత్ర్యం లేదు పొమ్మంటే నేను నమ్మను" అన్నాను నేను.

"ఇంత ధైర్యంగా ఎలా చెప్పగల్గుతున్నావు నువ్వు?"

"కూలి నాలి చేసుకునే స్త్రీలో ఎంత


## ఉద్యోగావకాశం

ఇప్పుడు సౌదీ అరేబియా, కువైట్, ఇరాన్, ఇరాక్, ఆబూదాబి, బహ్రైన్, యూరోప్, యు. యస్. ఎ. మరియు ఇతర దేశాలలో ఉద్యోగం పొందడం చాలా సులభం. ఎందుకనగా క్లర్కులు, టైపిస్టులు, స్టెనోలు, టీచర్సు, కార్పెంటర్లు, డ్రైవర్లు, టైలర్లు, హోటల్ బాయ్స్, డాక్టర్లు, ఇంజనీర్లు, ఎలక్ట్రీషియన్లు, టెక్నీషియన్లు, నాన్-టెక్నీషియన్లు వగైరాలాంటి అనేక ఉద్యోగాలు వున్నాయి. మా "గైడ్ బుక్ ఫర్ ఎంప్లాయిమెంట్"లో వేలాది అవకాశాలను మీరు చూస్తారు.

ఈ పుస్తకం పొందుటకు రు. 12/- మనిఆర్డరు ద్వారా పంపండి. వి. పి. పి. ద్వారా పంపబడును.

DARBAR PUBLICATIONS,
W-34. KANKHULI ROAD, CALCUTTA-700018.



మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

1977 వ సంవత్సరములో అపూర్వమైన బంపర్ డ్రాలు

| | | | | |
|---|---|---|---|---|
| 20-1-79 | తమిళనాడు | రు. 5 లక్షలు—2 | | |
| | | రు. 1 లక్ష | —టిక్కెట్ | రు. 1/- |
| 5-2-79 | ఉత్తర ప్రదేశ్ | రు. 13 లక్షలు— | " | రు. 2/- |
| 16-2-79 | యు. పి. జనత | రు. 3 లక్షలు— | " | రు. 1/- |
| 6-2-79 | కేరళ | రు. 3 లక్షలు— | " | రు. 1/- |

మరియు యితర రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు మావద్ద లభించును. 15 టిక్కెట్లపైన తెప్పించు కొనువారికి రిజిష్టర్ పోస్టులో పంపబడును. మా ఏజన్సీ ద్వారా 1979 లో మీ అదృష్టమును పరీక్షించుకొనండి. Phone : 74217

## వనదుర్గ ఏజన్సీ

ఆథరైజ్డు స్టాకిస్టు ఫర్ U. P. రాపిల్ అండ్ అస్సామ్
హోటల్ దుర్గాభవన్ బిల్డింగ్స్, విజయవాడ-2.



## కలలు-వాటి ఫలితాలు

కలలు ఎందుకు వస్తాయి? ఎప్పుడు వస్తాయి? ఏ కలకు ఫలితం ఉంటుంది? ఎలాంటి కలకు ఎలాంటి ఫలితం ఉంటుంది? అన్న విషయాన్ని గూర్చి ఆంగ్ల, సంస్కృత, తమిళ గ్రంథాల్ని పరిశోధించి, సమగ్రంగాను, విపులంగాను వివరిసూ వెలువడిన మొట్టమొదటి గ్రంథం.

ఇందులో పిల్లలకు, పెద్దలకు, స్త్రీలకు, పురుషులకు వచ్చే వేలాది కలలకు వివరంగా ఫలితాలు ఇవ్వబడ్డాయి. ఎలాంటి కల వచ్చినా ఇతరుల సహాయం లేకుండా తమంతట తామే ఈ పుసకం చదివి తమ కలల ఫలితాన్ని తెలుసుకోవచ్చు.

ఆర్ట్ పేపరుపై అందంగా ముద్రించబడిన త్రివర్ణ ముఖ చిత్రంగల జాకిట్ కవరుతో—

వెల : రు 10-00 పోస్టేజి రు. 3-00

ప్రతులకు :

SREE ARUNA BOOK HOUSE
103, Narayana Mudali Street MADRAS—600 001.

రిస్ట్ వాచ్

ధర రు. 12/-లు మాత్రమే

17 జ్యాయల్స్ రిస్ట్‌వాచ్ తో చైన్ సిస్టమ్ మరియు ౫ సం. రాల గ్యారంటీ రు. 12/-లకే లభ్యమగును. పోస్టేజి ప్యాకింగ్ ఛార్జీలు రు. 7-50 అదనం

P. D. GUPTA Co (I. D)
P. o. KATRISARAI (GAYA)

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గల వారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిసిపొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతోనే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P. O. KATRI SARAI (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B. A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్-వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్ర స్కలనము-శుక్లనష్టము, సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్. తెనాలి. ఫోన్ : 700.

SUVARNA

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.

అశోకా పెన్స్ & బాల్ పెన్సు

REGD. No. 143646

అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారుచేయబడుచున్నవి.

అశోకా పెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)


స్వాతంత్ర్యం వుందో చూడు. భరతో సమానంగా పనిచేస్తుంది. పైగా పిల్లల విషయం తనే చూసుకుంటుంది కూడాను." నా పరిజ్ఞానాన్ని వెలిబుచ్చాను

"అక్కడే పొరబడుతున్నావు. సంపాదించి మొగుడి చేతిలో పోస్తుంది మళ్ళీ వంట చెయ్యాలి. నువ్వన్నట్టు పిల్లలు వుండనే వున్నారు."

"పెద్ద స్వాతంత్ర్యం ఏది?" వాడు ఊరుకోలేదు

"ఇద్దరూ సంపాదిస్తున్నప్పుడు ఎవరో ఒకరు ఇంటి విషయాలు చూసుకోవాలి" అన్నాను నేను.

"నేనూ అదే అంటున్నాను. ఆ ఛని స్త్రీని చెయ్యనివ్వడు. పైగా కాఫీ. టిఫిన్లు కావాలి.' వాడు ఇంకా ఏదో అంటున్నాడు నేను లేచి అంతవరకు నడిచి మళ్ళీ ఆ బెంచీమీదనే కూర్చున్నాను.

వాడన్నదాంట్లో కూడా సత్యం లేక పోలేదు. నేనూ అదే విషయం గురించి ఆలోచిస్తున్నాను. ఇంతలో.

"ఉదాహరణకు మీ చెల్లి విషయం తీసుకుందాం" అన్నాడు. నేను ఆశ్చర్యంగా చూశాను. కాని వాడు నావంక చూడలేదు. హుస్సేన్‌సాగర్ వైపు చూస్తూ మాట్లాడుతున్నాడు.

"మీరిద్దరూ సంపాదిస్తున్నారుకదూ! అయినా పనిమనిషి లేకుండా నెగ్గుకొస్తున్నారు. పాపం వంటకూడా 'కమల' మాత్రమే చెయ్యాలి." స్త్రీ జాతి పట్ల వకాల్తా తీసుకొన్నట్టుగా మాటాడుతున్నాడు వాడు. నా వ్యక్తిగత విషయం వాడు మాట్లాడడం నాకెందుకో మంచిగా అనిపించలేదు. నేను బదులు చెప్పలేదు.

"నువ్వు మీచెల్లెలుకు ఏ స్వాతంత్ర్యం ఇవ్వలేదు." నాకీసారి లేచి వెళ్ళిపోవాలనిపించింది కాని ఆత్మాభిమానం ఆ పని చెయ్యనివ్వలేదు.

"ఇంతకీ నువ్వు ఏమంటావు? నా చెల్లెలును చదివించాను. ఉద్యోగం ఇప్పించాను. ఇదంతా ఎందుకు చేశాను అంటే దానికంటె నేను పెద్దవాడిని కాబట్టే." అన్నాను.

"అయితే నీ చెల్లెలుకు పెళ్ళి ఎందుకు చెయ్యటంలేదు," అడిగాడు వాడు.

"దానికేం. త్వరలో చేసేస్తాను." అన్నాను నేను గర్వంగా, దాంతో వాడు ఆ ప్రసంగం చేయటం మానేస్తాడేమో అనుకున్నాను.

"అదే నువ్వు చెయ్యటం అనేది వుంది చూశావో. అదే నీ ఆధిక్యత. అదే నీ చెల్లెలికి పెళ్ళి కాకుండా చేసేస్తుంది." అన్నాడువాడు. నాలో ఆత్మ విమర్శ బయలుదేరింది. అవును నేను కమలకు పెళ్ళి చెయ్యటం ఏమిటి? కమల పెళ్ళి కమలే చేసుకుని తీరాలి. ఈ విషయంలో దాని స్వాతంత్ర్యం అరికట్టానా? అనిపించింది. వాడు లేచాడు. ఇంటికి బయలుదేరాం.

హుస్సేన్‌సాగరు నుంచి నేను ఇంటికి వెళ్ళేటప్పటికి కమల ముసుగుపెట్టి పడుకుంది. లైటుకూడా వేసుకోలేదు. నేను వెళ్ళి లైటు వేశాను.

"ఏమిటి. ఈ వేళప్పుడు పడుకున్నావు?" అడిగాను నేను. కమల సమాధానం చెప్పలేదు.

"కోపం వచ్చిందేమిటి?" కొంచెం రెటించి అడిగాను. దానికీ సమాధానం లేదు.

"నీకు పెళ్ళి ప్రయత్నాలు చేయటం లేదనేగా నా మీదకోపం. నీ పెళ్ళి నేను చేసేదేముంది? నువ్వే చేసుకోవచ్చుగదా! పైగా సంపాదిస్తున్నావుకూడా" అన్నాను కొంచెం నిష్ఠూరంగా. మూర్తికి, కమలకు మధ్య ఏదో వుందని నాకు తొలిసారిగా అనుమానం వచ్చింది ఈ రోజే!

"అన్నయ్యా. ఏమిటి నువ్వంటున్నది?" అంటూ గబగబ మంచం దిగి వచ్చింది.

నేను మాట్లాడలేదు.

"మేం సినిమాకు వెళ్దామనుకున్నాం. నువ్వు ఇపుడు వచ్చావు. ఇప్పటి వరకు చూసి మా ఫ్రెండ్సు వెళ్ళిపోయారు. పోనీ వెళ్దాం అనుకుంటే నీకు చెప్పలేదు కదా!" అంది భయపడుతూ కమల సమాధానంగా, కమలకు, నాకు మధ్య మూర్తి నిలబడి నవ్వుతున్నట్లనిపించింది. అలా మాట్లాడుతున్న కమలను చూసి ఇలా ఇంకెంతమంది స్త్రీలు వున్నారో అనిపించింది నాకు ఆశ్చర్యంగానూ వుంది.

మరి స్త్రీ భావ విప్లవం మాటేమిటి? ★